

# Vasavi Clubs International

## International President's Bio-Data



### Vn.Golden*KCGF Sreyobhilashi

# తిరివీధి వేణుగోపాల్

మనిషిలో సాఫ్ట్‌నెస్, మాటల్లో కాన్ఫిడెన్స్, చేసే పనుల్లో షార్ప్‌నెస్, ఇతరులను అర్థం చేసుకోవడంలోకైండ్‌నెస్, ఇవన్నీ కలిపితే ఈనాటి మన ముఖ్య అతిథి **Vn.Golden *KCGF Sreyobhilashi తిరివీధి వేణుగోపాల్**. సాటి మనిషికి సహాయం చేయాలన్న ఆలోచన ఉంటే సరిపోదు, వాటిని ఆచరణలో పెట్టి అమలుచేసే మంచి లక్షణాలు పుష్కలంగా ఉన్న వ్యక్తి మన ముఖ్య అతిథి.

వీరు పశ్చిమగోదావరి జిల్లా ఆడమిల్లి గ్రామంలో 1974 నవంబర్ 22 వ తేదీన శ్రీ తిరివీధి సత్యనారాయణ, శ్రీమతి నాగమణి లకు ద్వితీయ పుత్రునిగా జన్మించారు. 1995 వ సంవత్సరంలో ఏప్రియల్ 23 వ తేదీన ఖమ్మం జిల్లా అశ్వారావుపేట వాస్తవ్యులు శ్రీ పెదమళ్ళ నాగేశ్వరరావుగారు, శ్రీమతి లక్ష్మీ ల కనిష్ఠ కుమార్తె **Vn.2*KCGF వరలక్ష్మి** గారితో వీరికి వివాహం జరిగినది. వీరికి M.Sc సైకాలజీ చదువుతున్న కుమార్తె **Vn.KCGF లక్ష్మీ మౌనిక** మరియు B.Sc చదువుతున్న కుమార్తె సువర్ణ సాత్విక కలరు.

2003 డిశంబర్ 14వ తేదీ నుండి వాసవీ క్లబ్ జంగారెడ్డిగూడెం వైస్‌ప్రెసిడెంట్‌గా వీరి వాసవీ ప్రస్థానం మొదలైంది. 2006 సంవత్సరంలో **వాసవీ క్లబ్ ప్రెసిడెంట్** గా, 2007, 2008 లకు **జోన్ చైర్మన్** గా, 2009 సంవత్సరం **డిప్యూటీ గవర్నర్** గా, 2010 సంవత్సరం **డిప్యూటీ గవర్నర్ అడ్మినిస్ట్రేషన్** గా, 2011 సంవత్సరం **V202A జిల్లా గవర్నర్**గా వీరి సేవా పరిధిని విస్తరించుకుంటూ వచ్చినారు. వీరు **BEST PRESIDENT** గా, **BEST ZONE CHAIRMAN** గా, **BEST DEPUTY GOVERNOR** గా **SUPER BEST** డిప్యూటీ గవర్నర్ అడ్మినిస్ట్రేషన్ గా **International** స్థాయిలో అవార్డులు సాధించారు, 2011 వ సంవత్సరం వాసవీక్లబ్స్ ఇంటర్నేషనల్ **GOLDEN JUBLEE YEAR SUPER BEST** గవర్నర్ అవార్డును సాధించారు. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ లో పలు సంవత్సరాలు **డైరెక్టర్**గా, **అడిషనల్ ట్రెజరర్**, 2016 సంవత్సరములో వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్‌నకు **ఇంటర్నేషనల్ సెక్రటరీ** గా పదవీ భాధ్యతలు సక్రమంగా నిర్వహించి వాసవియన్‌ల అందరి మదిలో నాయకునిగా గుర్తింపు పొందారు. వీరు 2019 సం॥నకు వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్‌కు **సీనియర్ వైస్ ప్రెసెడెంట్** గా పదవీ బాధ్యతలు నిర్వహించారు.

వీరు ఇప్పటివరకు 700 మహాత్మాగాంధీ, పొట్టిశ్రీరాములు గార్ల విగ్రహాలను, 200 సిమ్మెంట్ బెంచీలను ఉచితంగా వాసవిక్లబ్‌లకు అందచేసినారు. వీరు 10వ తరగతి, ఇంటర్, డిగ్రీ, ఇంజనీరింగ్ విద్యార్థిని విద్యార్థులకు వాసవి క్లబ్స్ ద్వారా ఉచిత వ్యక్తిత్వ వికాస శిక్షణా కార్యక్రమములను నిర్వహిస్తూ లక్ష మంది విద్యార్థినీ విద్యార్థుల జీవితాలకు క్రమశిక్షణ అలవాట్లను నేర్పిన శిక్షకులు. వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్‌లో మొట్టమొదటి సర్టిఫైడ్ ట్రైనర్‌గా గుర్తింపు పొందారు. వీరి సేవలను గుర్తించి వీరికి వాసవిసేవారత్న, వాసవి స్ఫూర్తిప్రదాత, వైశ్యరత్న బిరుదులతో సత్కరించడం జరిగినది. వీరు విజేత అనే వ్యక్తిత్వ వికాస పుస్తకాన్ని రచించారు. వీరు నవజాగృతి, వాసవి యువజాగృతి, వాసవి జనజాగృతి, వాయిస్, వాల్ట్, **Inspire** అనే వ్యక్తిత్వ వికాస శిక్షణా తరగతులను నిర్వహిస్తున్నారు. వీరి కౌన్సిలింగ్ ద్వారా 80 మంది ఆర్యవైశ్య యువతులకు కులాంతర, మతాంతర వివాహాల వలన పడే ఇబ్బందులను, వాసవి అమ్మవారి చరిత్రను, ఆర్యవైశ్య కులం యొక్క గొప్పదనంను వివరించి వారి మనసు మార్చి వారి తల్లిదండ్రులకు అప్పచెప్పడం జరిగింది. అదేవిధంగా అవగాహనా లోపంతో విడాకుల వరకు వెళ్ళిన 40 మంది దంపతులకు వివాహ బంధం యొక్క గొప్పదనం వివరించి వారిని కలపడం జరిగింది. వీరు కౌన్సిలింగ్, ట్రైనింగ్‌ల ద్వారా వచ్చే ఆదాయాన్ని పేద విద్యార్థుల చదువుకు, పేద ఆర్యవైశ్య మహిళల వివాహాల నిమిత్తం ఇవ్వడం జరిగింది.

ఇలా మంచి దాన గుణంతో పాటు అందరినీ చక్కని చిరునవ్వుతో పలకరించే మన శిక్షకుడు, నాయకుడు అయిన **Vn.Golden *KCGF Sreyobhilashi తిరివీధి వేణుగోపాల్** గారిని 2020వ సంవత్సరం వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్ష ఎన్నికలలో శ్రీ వాసవి అమ్మవారి యొక్క ఆశీస్సులతో, వాసవియన్‌ల మద్దతుతో అఖండ విజయాన్ని సాధించి వాసవిక్లబ్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షునిగా, ఈ రోజు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రావడం జరిగింది. ఇంతటి చక్కని వ్యక్తిత్వం గల **Vn.Golden *KCGF Sreyobhilashi తిరివీధి వేణుగోపాల్** గారిని సభకు పరిచయం చేయటం నాకు అదృష్టంగా భావిస్తూ... వారిని సభకు పరిచయం కావలసినదిగా కోరుచున్నాము.